# 'పీఎం-కిసాన్ సమ్మాన్ నిధి'

## అమలు స్థితి – మినహాయింపులు (ఎక్స్‌క్లూషన్స్)

## ఆంధ్రప్రదేశ్

లిబ్‌టెక్ ఇండియా 27 జనవరి, 2022



https://libtech.in/ ఇమెయిల్: libtech.asara@gmail.com Ph- +919246522344

నివేదిక గురించి:

అర్హులైన రైతులందరికీ ఇన్‌పుట్ సబ్సిడీని అందించడానికి భారత ప్రభుత్వం పీఎం–కిసాన్ సమ్మాన్ నిధి'(పీఎం–కిసాన్) పథకాన్ని 2018 లో ప్రవేశపెట్టింది. పథకం కింద ప్రయోజనాలలో భాగంగా, రైతులు వ్యవసాయ సంవత్సరానికి 6,000/– మొత్తాన్ని 2,000/– చొప్పున మూడు వాయిదాలలో అందుకుంటారు. ప్రస్తుతం 10వ విడత బదిలీ 1 జనవరి 2022 నుండి జరుగుతోంది– ఫిబ్రవరి 2022 చివరి నాటికి పూర్తి అవుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పీఎం–కిసాన్ పథకంలో 9 వాయిదా వరకు గల 'తిరస్కరణలు మరియు మినహాయింపులు' పరిస్థితి అంచనా వేయడానికి వెబ్సైటులో సమాచారాన్ని ఉపయోగించాము.

AP రాష్ట్రంలోని పీఎం–కిసాన్‌లో తిరస్కరణలు మరియు మినహాయింపులపై ప్రభుత్వం, పౌర సమాజం మరియు మీడియాకు అవగాహన కల్పించడం ఈ కసరత్తు యొక్క లక్ష్యం.

ముఖ్య గణాంకాలు:

➔ 59,06,097 పీఎం–కిసాన్‌లో నమోదైన రైతులు

➔ 9603.3 కోట్ల రూ.., రైతులు పొందాల్సిన మొత్తం, (అంచనా)

➔ 8203.7 కోట్ల రూ.., రైతులు పొందిన మొత్తం, (అంచనా)

➔ 15.2 లక్షలు, పేమెంట్లు పొందాల్సిన రైతులు, (అంచనా)

➔ 1343.5 కోట్లు రూ, రైతులకు ఇంకా అందని మొత్తం, (అంచనా)

➔ 8839/– ఒక్కొక్క రైతుకు అందాల్సిన సగటు మొత్తం (అంచనా)

1. ఆంధ్రప్రదేశ్ లో పీఎం–కిసాన్ వాయిదాలను మిస్ ఔతున్న రైతుల సంఖ్య ఎంత?

వాయిదాలు పొందని రైతుల సంఖ్య 15.9 లక్షలు (నమోదైన 59.1 లక్షల మందిలో). వారు రూ. 1,399.7 కోట్లు పొందాల్సి ఉంది. అయితే 'రైతుల మరణం', 'ఆదాయ పన్ను చెల్లింపుదారుల' కారణాలతో ప్రభుత్వం దాదాపు 70,000 మంది రైతులను

అనర్హులుగా ప్రకటించింది. ఈ అనర్హత కేసులను మినహాయిస్తే, 15.2 లక్షల మంది రైతులు 1343.5 కోట్ల రూపాయల కోసం వేచి చూస్తున్నారు.

**2.** మినహాయింపులకు ప్రధాన కారణాలు ఏమిటి?

| క్రమ సంఖ్య | తిరస్కరణ కారణం | తిరస్కరణకు గురైన రైతుల సంఖ్య(లక్షలలో) | తిరస్కరణకు గురైన రైతుల సంఖ్య (%) | పొందాల్సిన పేమెంట్ (రూ.. కోట్లలో) |
|---|---|---|---|---|
| 1 | బ్యాంక్ తిరస్కరణ మరియు ఇతర సంబంధిత సమస్యలు | 7.2 | 47.3 | 672.3 |
| 2 | 'రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉంచిన వారి సంఖ్య' (అంచనా) | 7.7 | 50.7 | 640.7 |
| 3 | 'ఆధార్ నంబర్ ధృవీకరించబడని' కేసులు (అంచనా) | 0.3 | 2 | 30.5 |

అయితే, అసలు మినహాయింపు ఇంకా ఎక్కువగా ఉండవచ్చు. పీఎం–కిసాన్ MIS ప్రకారం, ఆంధ్రప్రదేశ్‌లో 83.92 లక్షల మంది రైతులు నమోదు కావాలని అంచనా. అయితే ఇప్పటివరకు 59.1 లక్షల మంది రైతులు మాత్రమే నమోదు చేసుకున్నారు (25 జనవరి 2022 నాటికి) అంటే 24.86 లక్షల మంది రైతులు పథకంలో నమోదు కాలేదు. ఐతే మేము ఈ విషయంపై ఇంకా పరిశీలించాల్సి ఉంది.

**3.** బ్యాంక్ తిరస్కరణలు అంటే ఏమిటి?

పీఎం–కిసాన్‌లో, చెల్లింపు బదిలీలు రెండు విధాలుగా జరుగుతాయి. 1. బ్యాంకు ఖాతా చెల్లింపులు 2. ఆధార్ చెల్లింపులు. రెండు రకాల చెల్లింపు బదిలీలలో బ్యాంక్ తిరస్కరణలు జరుగుతాయి.

బ్యాంకు తిరస్కరణలు బౌన్స్ అయిన చెక్కుల లాంటివి. 'బ్యాంక్ తిరస్కరణ' సందర్భాలలో, బదిలీ చేసిన పేమెంట్లు సాంకేతిక సమస్యల వలన రైతుల ఖాతాలలో జమ చేయబడవు.

బ్యాంకు ఖాతా చెల్లింపులలో—బ్యాంక్ ఖాతా వివరాలు MIS లో తప్పుగా నమోదు చేయబడినప్పుడు లేదా బ్యాంక్ ఖాతా చాలా కాలం పాటు పనిచేయనప్పుడు A/c బ్లాక్ చేయబడటం లేదా స్తంభింపజేయడం జరిగి పేమెంట్ తిరస్కరించబడుతుంది.

అలాగే ఆధార్ చెల్లింపు పద్ధతిలో 'నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (NPCI)' మ్యాపింగ్ సమస్యల కారణంగా 'ఆధార్ చెల్లింపు వ్యవస్థ' జరుగుతుంది.

**4.** 'రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉంచిన వారి సంఖ్య' కేసులు ఏమిటి?

ఈ కేటగిరీలో చెల్లింపులు ఎందుకు నిలిపివేస్తున్నారో ప్రభుత్వం—వెబ్సైటు లో పేర్కొనడం లేదు. అందువలన ఈ కేటగిరిలో పేమెంట్లు ఆగిపోయిన రైతులు ఏమి చేయాలో తెలియక అయోమయంలో ఉన్నారు.

**4.** 'ఆధార్ నంబర్ ధృవీకరించబడని' కేసులు ఏమిటి?

MIS లోని రైతుల వివరాలు—ఆధార్ వివరాలతో సరిపోనప్పుడు ఈ సమస్య సంభవిస్తాయి.

**5.** జూలై **2021** నుండి డిసెంబర్ **2021** మధ్య రిజల్యూషన్ స్థితి ఏమిటి?

జూలై 2021 లో 'బ్యాంక్ తిరస్కరణలు'—'ఆధార్ ధృవీకరించబడని 33,526 వేల కేసులు ఇప్పుడు పరిశీలించాం. అయితే గత 6 నెలలుగా కేవలం 12.5% కేసులు మాత్రమే పరిష్కరించబడినట్లు మేము కనుగొన్నాము. ఈ కేసుల్లో కొన్ని **1060** రోజులకు పైగా పరిష్కారం కోసం వేచి ఉన్నాయని కూడా మేము కనుగొన్నాము.

**6.** పరిష్కారం కోసం ఏమి చేయాలి?

బ్యాంకు తిరస్కరణలు: పరిష్కార బాధ్యత ప్రధానంగా వ్యవసాయ శాఖ రాష్ట్ర అధికారులపై ఉంటుంది. మండల అధికారులు రైతుల బ్యాంకు ఖాతా వివరాలు పీఎం—కిసాన్ వెబ్సైటు లో అప్డేట్ చేయాలి. అదే ఆధార్ చెల్లింపు కేసుల్లో ప్రత్యక్ష నగదు బదిలీల కోసం బ్యాంకు ఖాతాలను నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాను చేయించాలి. ఈ ప్రయత్నాలు పద్ధతి ప్రకారం జరగడంలేదు. ఈ కేసుల పరిష్కారానికి 'వ్యవసాయ శాఖ' మార్గదర్శకాలను రూపొందించి, వాటిని గ్రామస్థాయి అధికారులతో పంచుకోవాలి. రైతులు తమ 'బ్యాంక్ తిరస్కరణ' సమస్యను పరిష్కరించినప్పుడు వారికి రావాల్సిన చెల్లింపులన్నీ బదిలీ ఔతాయి.

రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉంచినవారి సంఖ్య: ఈ కేటగిరీలో చెల్లింపులు ఎందుకు నిలిపివేసారో ఖచ్చితమైన కారణాలను రాష్ట్రం ప్రచురించాలి—పరిష్కార ప్రక్రియను కూడా పేర్కొనాలి.

'ఆధార్ నంబర్ ధృవీకరించబడని' కేసులు: ఈ సమస్యను ఎదుర్కొంటున్న రైతుల నుంచి వివరాలు సేకరించడం ద్వారా అధికారులు పీఎం–కిసాన్‌లో MIS లో రైతుల ఆధార్ వివరాలను అప్‌డేట్ చేయాలి.

రిజిస్ట్రేషన్‌లు: ఇప్పటివరకు పీఎం–కిసాన్‌లో నమోదు చేసుకోని రైతులను నమోదు చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలి.

## లిబ్‌టెక్ ఇండియా:

మేము భారతదేశంలో పబ్లిక్ సర్వీస్ డెలివరీని మెరుగుపరచడానికి పని చేసే ఇంజనీర్లు, సామాజిక కార్యకర్తలు–సామాజిక శాస్త్రవేత్తల బృందం. మేము గత 9 సంవత్సరాలుగా ఆంధ్ర ప్రదేశ్ & తెలంగాణా ప్రాంతాలలో ఒక బృందంగా పని చేస్తున్నాం, అయితే మా లో కొంతమంది వ్యక్తిగతంగా ఒక దశాబ్దానికి పైగా ఈ క్షేత్రంలో పనిచేస్తున్నారు. నివేదిక రూపొందించినవారు– అజయ్ పల్లె స్వేరో, చక్రధర్ బుద్ధ, నవీన్ గజ్జలగారి